# వైభవంగా శ్రీ సత్యదేవుని పడిపూజ..

## పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్వత ప్రసాద్.



అన్నవరం నవంబరు16(ప్రభాతవార్త) కాకినాడ జిల్లా ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణ మండపం ప్రాంగణం వద్ద సాయంత్రం 6 గంటలకు ఆలయ అర్చకులు గర్భాలయంలో ఉన్న శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను మంగళ వాయిద్యాల నడుమ తోడుకొని వచ్చి వార్షిక కళ్యాణ మండపం వద్ద సర్వాంగ సుందరంగా అరటి డోప్పులతో అలంకరించిన మండపంలో శ్రీ స్వామి అమ్మవార్లను ఆసీనులు గావించి పడిపూజ కార్యక్రమం మొదలుపెట్టారు. ముందుగా ప్రత్తిపాడు శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, దేవస్థానం ఈవో సత్యనారాయణమూర్తి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకుడు ఇంద్రగంటి నరసింహమూర్తి, కోట శ్రీనివాస్, ఆలయ అర్చకులు కంచిబోట్ల రామ్ కుమార్, ఇంద్రగంటి సుధీర్, శ్రీ స్వామివారికి విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి శ్రీ సత్య స్వాములు భారీగా తరలి రావడంతో శ్రీ సత్య దేవుని నామస్మరణతో పడిపూజ కార్యక్రమం శాస్త్రోతంగా నిర్వహించారు. అనంతరం సత్య స్వాములు శ్రీ సత్యదేవుని గీతా అలాపనలు చేస్తూ ఉంటే ఆలయ ప్రాంగణమంతా మారు మోగింది. వచ్చిన సత్యసాములకి దేవస్థానం అధికారులు అన్నదాన విభాగంలో వడ ( టిఫిన్స్ ) కార్యక్రమం నిర్వహించి ఫ్రూట్స్ అందజేశారు. ఈ పడి పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, వేద పండితులు, ఆలయ అర్చకులు ఎడవెల్లి చిన్న, ముత్య వెంకట్రావు, ఇంద్రగంటి పవన్, వ్రత పురోహితులు కళ్యాణ బ్రహ్మ చామర్తి కన్నబాబు, అంగర సతీష్, దేవస్థానం అధికారులు, గ్రామస్తులు సిబ్బంది పాల్గొన్నారు.

# శుక్రవారం నవంబర్ 18న రాష్ట్ర గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ రాజమహేంద్రవరం పర్యటన



రాజమహేంద్రవరం నవంబర్ 16, ప్రభాతవార్త బ్యూరో : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ తూర్పు గోదావరి జిల్లా పర్యటనకు నవంబర్ 18 శుక్రవారం రాజమహేంద్రవరం రానున్నట్లు జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, తదుపరి జిల్లా అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనను పూర్తి స్థాయి లో విజయవంతం చేయడం కోసం అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. జాతీయ ఆయుర్వేదిక్ పర్వ్ వేడుకల్లో పాల్గొని సందేశం ఇవ్వడం జరుగుతుంది. నవంబర్ 18 ఉదయం గవర్నర్ విజయవాడ లోని రాజ్ భవన్ నుంచి ఉదయం 9.30 కి బయలుదేరి గన్నవరం విమానాశ్రయం కు చేరుకుని అక్కడ నుంచి ఉ.10.00 గంటలకు హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉ.10.45 కు ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్స్, రాజమహేంద్రవరం కు చేరుకుంటారు. అనంతరం ఉ.10.50 కు బయలుదేరి ఉ.11.00 గంటలకు మంజీరలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన విడిది కి చేరుకుని, స్వల్ప విశ్రాంతి అనంతరం ఉ 11.20 కు బయలుదేరి ఉ.11.30 కి ఆనం కళా కేంద్రానికి చేరుకుంటారు. తదుపరి ఉ.11.30 నుంచి మ.12.30 వరకు "జాతీయ ఆయుర్వేదిక్ పర్వ్ " ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారు. తిరిగి కార్యక్రమం అనంతరం అక్కడ నుంచి బయలుదేరి మ.12.40 కి మంజీర ప్రవేట్ అతిధి గృహానికి చేరుకుని స్వల్ప విరామం తర్వాత మ.12.55 కి బయలుదేరి ఆర్ట్స్ కళాశాల మైదానం లో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ కి చేరుకుని అక్కడ నుంచి బయలుదేరి మ.1.00 కు విజయవాడ కు బయలుదేరి వెళతారు.

# రాజకీయ దురంధరుడు 'బాబులు' ఇంటిపేరు 'గణపతి'... పార్టీకి 'దళపతి'...

## బాబులు సంతాప సభలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు..



అంబాజీపేట, నవంబర్ 16, ప్రభాతవార్త : కొండంత సమస్యను గుప్పెట పట్టి చిటికలో పరిష్కరించగల నాయకుడిగా పేరుగాంచిన బాబులు రాజకీయ దురంధరుడని, 'ఇంటిపేరు గణపతి...పార్టీకి దళపతి'గా..తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేసారని రాష్ట్ర మాజీ హోంమంత్రి, పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, శాసనమండలి డిప్యూటీ మాజీ ఛైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్ లు అన్నారు. అంబాజీపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, ఏఎంసీ మాజీ ఛైర్మన్, సొసైటీ, టీడీపీ మండలశాఖ మాజీ అధ్యక్షులు గణపతి నాగ సత్యనారాయణరావు (బాబులు) ఈ నెల 05న హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆయన సంతాప సభ అంబాజీపేటలో స్వగృహం వద్ద బుధవారం జరిగింది. ఈ సభలో టీడీపీతో పాటు వైసీపీ, జనసేన, బీజేపీ, బీఎస్పీ, వామపక్షాలకు చెందిన అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు. మాచవరం గ్రామ సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు, పాముల రాజేశ్వరీదేవి, ఉమ్మడి తూర్పు జిల్లా జెడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యురాలు బూడిద వరలక్ష్మి, మెట్ల రమణబాబు, అల్లాడ సోంబాబు, నల్లా స్వామి, గుమ్మిడి వెంకటేశ్వరరావు, నేదునూరి వీర్రాజు, దాసరి వీర వెంకట సత్యనారాయణ, అరిగెల బలరామమూర్తి, బొంతు పెదబాబు, దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి, చిన్నం బాల విజయారావు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు టీడీపీ), శిరిగినీడి వెంకటేశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ (జనసేన), పేరి శ్రీను, ఉందుర్తి నాగబాబు, దొమ్మేటి సత్యమోహన్ ( వైసీపీ), పులిమే రాజారావు (బిజెపి), పితాని ఆనందరావు (సిపిఐ)లు మాట్లాడారు. రాజకీయ రంగంలో అందరివాడిగా పేరుగాంచిన గణపతి బాబులు అనే రాజకీయ పక్ష నాయకులతో స్నేహపూర్వకంగా వ్యవహరించే వారన్నారు. దివంగత నేతలు డాక్టర్ మెట్ల సత్యనారాయణ రావు, లోక్ సభ మాజీ స్పీకర్ జి.ఎం.సి బాలయోగి లతో అత్యంత సన్నిహిత సంబంధాలు కలిగి ఉండే వారన్నారు. అప్పట్లో కోనసీమ పర్యటనలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంబాజీపేట లోని బాబులు ఇంటి వద్ద తేనేటి విందు సేవించారన్నారు.

**అంబాజీపేటలో బంద్ :**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గణపతి నాగ సత్యనారాయణ రావు (బాబులు) మృతి చెందడంతో ఏర్పాటు చేసిన సంతాప సభ సందర్భంగా అంబాజీపేటలో బుధవారం బంద్ పాటించారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసి వేశారు. ఇంతకుముందు అఖిలపక్ష నాయకులు, అభిమానులు, స్నేహితులు పాపులు స్వగృహం నుండి మోటార్ సైకిల్ లపై ర్యాలీగా స్థానిక నాలుగు రోడ్ల సెంటర్ కు చేరుకుని అక్కడ ఏర్పాటు చేసిన బాబులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




# రెండేళ్లు దాటింది... పిల్లలూ పుట్టలేదు ఇళ్లు కట్టలేదు లోపమేవరిదో మీరే చెప్పాలి..!!

## - మీ సవాల్ కి మేము సిద్ధమే.. మీ సొంత ఊరిలో ఎన్నిళ్లు కట్టారు..?

## - జనసేన పార్టీ కొత్తపేట ఇన్చార్జి బండారు శ్రీనివాస్



రావులపాలెం, నవంబరు 16 (ప్రభాతవార్త) : కొత్తపేట నియోజకవర్గంలో 17 వేల ఇళ్ల స్థలాలు మంజూరు చేసామని చెబుతున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఆయన స్వగ్రామంలోనే ఎన్ని ఇళ్ళు కట్టారో చూపించాలని జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ సవాల్ చేసారు. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి చేసిన ఛాలెంజ్ కి తాము సిద్ధంగా ఉన్నామని గోపాలపురం గ్రామంలో ఇళ్ళ స్థలాలుగా ఇచ్చిన 35 ఎకరాల భూమిలో ఎన్ని ఇళ్ళు కట్టారో చూపించాలని ప్రతి సవాల్ విసిరారు. రావులపాలెం శ్రీ కృష్ణ దేవరాయ కాపు కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులపై ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి చేసిన ఆరోపణలను ఖండించారు. ఇటీవల జగనన్న ఇళ్ళు -పేదల కన్నీళ్ళు పేరుతో తాము ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసిన భూములను పరిశీలించామని, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పరిస్థితి ఉందని అన్నారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఇళ్ళ స్థలాలు మంజూరు చేసామని ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గెలుపు కోసం పట్టాలు పంచిపెట్టారు తప్ప చాలా మందికి ఇప్పటికీ స్థలాలు అప్పగించలేదన్నారు. ఇళ్ళ స్థలాల పేరుతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా అవినీతి, అక్రమాలకు పాల్పడిన అతి చెత్త ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమే అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఈ ఏడాది జూలై 2వ తేదీ నాటికి 18 లక్షల ఇళ్ళు కట్టి ఇస్తామని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రకటించారని, ఆ లెక్కన నియోజకవర్గంలో కనీసం పది వేల ఇళ్లయినా పూర్తి చేసి ఉండాలి, ఎన్ని ఇళ్ళు కట్టారో మీరే చెప్పాలని ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని ప్రశ్నించారు. పెళ్ళవగానే పిల్లలు పుడతారా అంటూ ఎమ్మెల్యే వ్యాఖ్యానించారని, అయితే ఇళ్ళ స్థలాల కోసం భూమి సేకరించి రెండేళ్లు దాటిందని, ఆయన భాష ప్రకారమే పెళ్ళై రెండేళ్లు దాటినా ఇళ్ళూ పూర్తి కాలేదని, పిల్లలూ పుట్టలేదని, లోపం ఎక్కడుందో ఎమ్మెల్యే చెప్పాలని డిమాండ్ చేసారు. ఇళ్ళ స్థలాలు మంజూరు చేసిన జగనన్న కాలనీలను మెరక చేసేందుకు మట్టి తరలిస్తుంటే జనసేన నాయకులు అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు వాస్తవం కాదని, కాలనీల మెరక పేరుతో మట్టి మాఫియా కోట్ల రూపాయల అవినీతి చేసిందని ధ్వజమెత్తారు. వంద లారీల మట్టి తవ్వితే 10 లారీలు మాత్రమే కాలనీలకు వెళ్ళేవని, 90 లారీల మట్టి బయట తరలించి అమ్ముకునే వారని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఆలమూరు మండలం కొత్తపేట నియోజకవర్గంలో కలవక ముందే అప్పటి ఎమ్మెల్యే వివివి చౌదరి ఆలమూరు ఎర్ర కాలనీలో పేదలకు 1.5 సెంట్లు చొప్పున కేటాయిస్తే, ఇప్పుడు అదే భూమిని 1.25 సెంట్ల చొప్పున చేసి జగనన్న కాలనీలుగా మార్చడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాగే ఆత్రేయపురం మండలం ర్యాలిలో కూడా గతంలో ఇళ్ళ స్థలాలుగా ఇచ్చిన జగన్మోహినీ కేశవస్వామి దేవస్థానం భూమిని ఇప్పుడు తిరిగి పంపిణీ చేసి తామే ఇళ్ళ స్థలాలు ఇచ్చినట్టు ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలకు ఇచ్చిన ఇళ్ళ స్థల పట్టాలను వెనక్కి ఇవ్వగలరా అని ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు పార్టీలు, కులమతాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాల్సి ఉందన్న విషయం ఎమ్మెల్యే గుర్తెరగాలని హితవు పలికారు. ఇళ్ళ స్థలాలు మీ వైసీపీ వారికే ఇచ్చుకుంటారా.. మీరు పాటించేది అంబేద్కర్ రాజ్యాంగమా , రాజారెడ్డి రాజ్యాంగమా అని ధ్వజమెత్తారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల విజయనగరంలో జనసేన ప్రభుత్వ ఏర్పాటుకి ప్రజలు సహకరించాలని ఒక అవకాశం ఇవ్వాలని కోరితే చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడానికి పవన్ కూలి పని చేస్తున్నారని ఎమ్మెల్యే అనడం సమంజసం కాదన్నారు. జనసేన పార్టీ నాయకులు ఎవరికీ కూలీలు కాదని, ప్రజలకు మాత్రమే కూలీలని అన్నారు. రాబోయేది జనసేన ప్రభుత్వమే అని, కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని స్పష్టం చేసారు. గతంలో ఇదే టీడీపీతో ఎమ్మెల్యే బేరసారాలు చేసిన సంగతి నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని ఎద్దేవా చేసారు. కోవిడ్ సమయంలో జనసేన పార్టీ నాయకులు ఎమ్మెల్యే స్వగ్రామం గోపాలపురంలో 12 ట్రాక్టర్లలో కూరగాయలు, నిత్యావసర వస్తువులు ప్రజలకు పంపిణీ చేసారని, నియోజకవర్గ వ్యాప్తంగా జన సైనికులు ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారని మీకు తెలియక పోతే మీడియాలో చూసి తెలుసుకోవాలని హితవుపలికారు.. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్ళ డేవిడ్ రాజ్ ,జిల్లా కార్యదర్శులు సంగీత సుభాష్ ,బొక్కా ఆదినారాయణ ,దొంగ వెంకట సుబ్బారావు ,మండల అధ్యక్షులు చేకూరి కృష్ణంరాజు,సూరపురెడ్డి సత్య ,తోట స్వామి, బండారు బాబి , యర్రంశెట్టి రాము ,మహాదశ బాబులు ,చింతపల్లి సత్తిపండు,బండారు అబ్బులు,అంబటి కిషోర్ ,నంబు రవి,గీదావెంకటేష్, నంబు నాగు ,మద్దూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# శక్తి..వేశాలతో అలరించే.. కళాకారులు.. అనంతలోకాలకు..

## - మల్లేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## -ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన టాటా మ్యాజిక్ వ్యాన్

## -నలుగురు మృతి, తొమ్మిది మందికి గాయాలు



గండేపల్లి నవంబర్ 16 (ప్రభాతవార్త): శక్తి వేషాలతో..అందరిని అలరించే కళాకారులు.. రోడ్డు ప్రమాదంలో నలుగురు అనంతలోకాలకు.. వెళ్లి పోగా..మరో ఏడుగురు ఆసుపత్రి పాలవ్వడంతో తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన కళాకారులు,జాతరల నిర్వాహకులు శోకసముద్రంలో మునిగారు. గండేపల్లి మండలం మల్లేపల్లి వద్ద 16వ నెంబరు జాతీయ రహదారి పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని టాటా మ్యాజిక్ వాహనం ఢీకొట్టడంతో దీనిలో ప్రయాణిస్తున్న 13 మందిలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, ముగ్గురు ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మృతి చెందారు. మరో 9 మందికి గాయాలు కాగా ఇద్దరు ఎటువంటి గాయాలు లేకుండా బయట పడ్డారు.వివరాలిలా ఉన్నాయి...ఏలూరుజిల్లాఉంట్రాజవరం,నల్లజర్ల మండలాలు తదితర ప్రాంతాలకు చెందిన కాళికాదేవి వేషాలు వేసే కళాకారులు కాగా అనకాపల్లి జిల్లా కసింకోటలో జరిగే పరమటమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొనేందుకు మ్యాజిక్ వ్యాన్ పై వెళుతుండగా మంగళవారం అర్ధరాత్రి 12 గంటల నుండి 1గంట సమయం మధ్యలో డ్రైవర్ వేగంగా ముందుగా వెళుతున్న లారీని తెప్పించే ప్రయత్నంలో ఎడమ వైపు నుండి వెళ్ళేందుకు ప్రయత్నించగా అప్పటికే రోడ్డు పక్కనే ట్రాలీ లారీ ఆగి ఉండటంతో దాని వెనుక ఢీ కొట్టాడు.దీంతో అప్పటికే గాఢ నిద్రలో ఉన్న కళాకారులు ఆహా ఆహా కారులు చేస్తూ అరుపులు పెట్టడంతో చీకటిలో ఎవరికి ఏమి జరిగిందో అంటూ ఆర్తనాదాలు చేయడంతో రోడ్డు పై వెళ్ళే వాహనదారులు పోలీసులకు సమాచారం తెలపడంతో హుటాహుటిన గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్ తన సిబ్బందితో వచ్చి వేన్ లో ఇరుక్కుపోయిన డ్రైవర్ ను బయటకు తీసి ఆరు అంబులెన్స్ లలో రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఉంగుటూరు మండలం నారాయణపురంకు చెందిన దుబాకుల ప్రసాద్(47) అక్కడికక్కడే మృతిచెందగా, ఉంట్రాజవరం మండలం చివటం కు చెందిన గారపాటి మహేష్(20), నల్లజర్ల మండలం నబాపేట కు చెందిన పెనుమాక మంగమ్మ(30) నల్లజర్ల కు చెందిన నల్లకాసుల వెంకట్రావు అనే కొండబాబు (డ్రైవర్) రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతిచెందారు.నల్లజర్ల కు చెందిన బాజీన రాజు, చేబ్రోలు కైకారంకు చెందిన చింత కింద మహేష్, చిట్టినపాడుకు చెందిన పూర్ణనాగరాజు, దేవదాసు ఆశీర్వాదం, కుమారదేవం కు చెందిన చిడిపి నాగేంద్రబాబు, నర్సంపేటకు చెందిన గణిపాక హారతి, భీమడోలుకు చెందిన ఏసుపోగుల మణికంఠ లకు తీవ్ర గాయాలయ్యాయి. మరో ఇద్దరు గొల్లపల్లి విష్ణు, ఎం పండులకు ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడ్డారు. సంఘటన స్థలాన్ని పెద్దాపురం డిఎస్పి సుంకర మురళీ మోహన్, జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్, కిర్లంపూడి ఎస్సై తిరుపతిరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.సంఘటనా స్థలాన్ని తహశీల్దార్ చిన్నారావు, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్, విఆర్ఓ విఆర్ఎ లు పరిశీలించారు.

# నియోజకవర్గ జగనన్న క్రీడా సంబరాలు

అనపర్తి నవంబర్ 16 ప్రభాతవార్త : అనపర్తి శ్రీ రామారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న క్రీడా సంబరాలు లో భాగంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నియోజకవర్గస్థాయి సెలక్షన్స్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనపర్తి శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి . ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన వంటి పథకాల ద్వారా పేద కుటుంబానికి చెందిన విద్యార్థులకు సహాయం చేస్తున్నారని అలాగే నాడు నేడు లో భాగంగా గవర్నమెంట్ స్కూళ్లను కార్పొరేట్ స్కూల్ కి దీటుగా అభివృద్ధి పరుస్తున్నారని తెలియజేశారు, విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల పైన ఆసక్తి పెంచాలని, చదువులోనే కాకుండా క్రీడలలోనూ మంచి గుర్తింపు పొందాలి అనే ఉద్దేశంతో జగనన్న క్రీడా సంబరాలు ప్రారంభించడం జరిగిందని ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఎస్ ఏ ఏ పి డైరెక్టర్ గుబ్బల అలేఖ్య లాజర్స్, జిల్లా కో ఆప్షన్ మెంబర్ లంక చంద్రన్న, మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కోనాల శ్రీనివాసరెడ్డి (గుంటూరు శ్రీను), ఎంపీటీసీ కొండేటి భీమేష్, కర్రి చిన్న వెంకటరెడ్డి (ఏడుకొండలు), ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కోనసీమ కు చేరుకున్న తెలంగాణ జనసైనికుడి బైక్ యాత్ర

అమలాపురం,నవంబరు16,ప్రభాతవార్త : జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాన్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ తెలంగాణా జనసైనికుడి బైక్ యాత్ర డా బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా కు చేరుకోగా అమలాపురంలో జనసేన టీం ఆహ్వానం పలికిలింది. ఆంధ్రా ప్రజలకు మేలు చేసే ఒకే ఒక్క నాయకుడు పవన్ కళ్యాణ్ మాత్రమే అని, ఆయన ముఖ్యమంత్రి అవ్వాలని తెలంగాణా వరంగల్ కు చెందిన జనసైనికుడు దీపక్ మోటారు సైకిల్ పై రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేపట్టారు. అందులో భాగంగా ఆయన అమలాపురం చేరుకున్నారు. స్థానిక ఎర్ర వంతెన వద్ద 30 నిమిషాల పాటు ఉండి ప్లకార్డును ప్రజలకు చూపిస్తూ ప్రచారం చేశారు. అనంతరం స్థానిక జనసేన ప్రాంగణం వద్ద జనసేన నాయకులు దీపక్ ను సత్కరించి శుభాభినందనలు తెలిపారు. అమలాపురం నుండి కాకినాడ, వైజాగ్ మీదుగా శ్రీకాకుళం చేరుకుంటారు. అని దీపక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ల సతీష్, కంచిపల్లి అబ్బులు,లింగోలు




పండు, ఆర్.డి.యస్. ప్రసాద్, నాగ మానస, పడాల నానాజీ, వాకపల్లి వేంకటేశ్వరరావు, నందుల సత్తిబాబు, పోలిశెట్టి కన్నా, నిమ్మకాయల రాజేష్, అల్లాడ రవి, బండారు వెంకన్న బాబు, పరమట చిట్టిబాబు, నల్లా రామ్మూర్తి, తిక్కా సరస్వతి, కర్రి లక్ష్మి దుర్గ, కరాటం వాణి, వానపల్లి దేవి, నల్లా దుర్గారావు, పెదమల్లు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్తీకమాస వన సమారాధనలో జక్కంపూడిరాజా




కోరుకొండ నవంబర్ 15 (ప్రభాతవార్త) కోరుకొండ మండల ఆర్యవైశ్య కార్తీక మాసవన సమారాధన కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు జక్కంపూడి రాజా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామివారి కొండ వెనుక బాగాన ఉన్న మామిడితోటలో నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం లోపాల్గొన్న రాజా నూతన కార్యవర్గాన్ని అభినందించి, అధ్యక్షులుగా ఎంపికైన బొండాడ చందుకి పూలదండలువేసి సత్కరించారు. దానిలో భాగంగానేనూతనఆర్యవైశ్య సంఘం ప్రమాణ స్వీకారం, సన్మాన సత్కార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులమతాలకతీతంగా ఇలాంటివన సమారాధన కార్యక్రమాలద్వారా గ్రామాలలోని, కుటుంబాలలో ఐక్యత ఏర్పడుతుందని అన్నారు. కోరుకొండనూతన ఆర్యవైశ్యకార్యవర్గ అధ్యక్షులుగా బొండాడ చందు, కార్యదర్శిగా గ్రంధి కాశీ, కోశాధికారి వాకచర్ల గోపి, గౌరవ అధ్యక్షులుగా కటకంచలం,ఉపాధ్యక్షులుగా మామిడిపాక శేషాచలం, ఓలేటి సూర్యనారాయణ మూర్తి, సత్యవరపు ఈశ్వర్ ప్రసాద్, చొప్పెర్ల ప్రసాద్, గొల్లపూడి సతీష్,, సత్యవరపు సుధీర్, ముమ్మిడివరపు సురేష్,లు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం కోరుకొండ మండలాల ఆర్యవైశ్య కుటుంబాలు పాల్గొన్నారు.

# గడపగడపకూ మన ప్రభుత్వంలో సమస్యల పరిస్కారానికి కృషి..ఎమ్మెల్యే ధనలక్ష్మి

రాజవొమ్మంగి, నవంబరు 16, ప్రభాతవార్త : గడప గడపకూ మన ప్రభుత్వంలో వచ్చిన సమస్యలను పరిస్కరిస్తున్నట్లు రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. 14 తేదీన మండలంలో తంటికొండ పంచాయితీలో గల గ్రామాల్లో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచ్ ఆగూరి సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగింది. గాంధీనగర్ లో 516 జాతీయ రహదారి నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్నామని, త్రాగునీరు సమస్యలను ఎమ్మెల్యే ధనలక్ష్మికి గ్రామస్తులు తెలిపారు. ఇళ్ళు కోల్పోతున్నవారికి ప్రత్యేక స్థలాన్ని గుర్తించాలని విఆర్వో భారతికి ఎమ్మెల్యే ధనలక్ష్మి సూచించారు. సింగంపల్లి గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల సమస్య, చిన్నయ్య పాలెం..సింగంపల్లి గ్రామాల మధ్య అసంపూర్తి రహదారి, మంగలిగడ్డ రిజర్వాయర్ కాలువలకు గండ్లు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించకుండా గత ప్రభుత్వ పాలనలో నిధులు కాజేశారని వాటిపై విచారణ జరుగుతున్నాయని ఎమ్మెల్యే వివరించారు. శిథిలావస్థ స్థితిలో అంగన్వాడి భవనం, నాడు నేడు పథకంలో జరుగుతున్న పాఠశాల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే చూశారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ , ఎంపిపీ గోము వెంకటలక్ష్మి, ,జడ్పీటీసీ వడుగుల జ్యోతి, దాట్ల వెంకటేష్ రాజు , సర్పంచులు కొంగర మురళీకృష్ణ, సవిరాల చంద్రుడు, బూసరి సత్యనారాయణ, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, చీడి శివ, దాసరి నాగేశ్వరరావు, కించు వెంకటలక్ష్మి, మిరియాల సత్యవతి, గనిలక్ష్మి, మండల కో అప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు,



పల్లి వెంకటరమణ, అధికారి సత్యనారాయణ, కనిగిరి రాజబాబు, మంతెన ముసలయ్య,, వైస్ ఎంపీపీలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, ఎంపీటీసిలు కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, అవుగడ్డ నిర్మలాదేవి, ఎంపీడీఓ బాపన్నదొర, తహసీల్దార్ వై.వి సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహసిల్దార్ అల్లు సత్యనారాయణ, ఎం.ఈ. ఓ కె. తాతబ్బాయిదొర, విఆర్వో భారతి, జి.సి.సి మేనేజర్ విజయలక్ష్మి ఉపాది ఏ. పి.ఓ సురేష్ కుమార్, , ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగజయలక్ష్మి, వెలుగు ఏపీఎం ఆదినారాయణ, హౌసింగ్ ఏ ఈ చలపతి, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్.డబ్ల్యు.ఎస్ ఏ. ఈ. మణికంఠ, సింగిరెడ్డి రవి, జుర్రా జాన్ బాబు, నాగులపల్లి కుశరాజు, సప్పా ప్రసాద్, తోలాటి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, బంటుపల్లి చంద్రరావు, కనిగిరి వీరబాబు, అంకం రవికుమార్ , రాజవొమ్మంగి ఎస్.ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# పరివర్తన దిశగా ఏస్సై సత్తిబాబు యువతకు స్ఫూర్తి !!

మోతుగూడెం ప్రభాతవార్త నవంబరు:16 ప్రజాజీవన జీవిత గమనానకి పోలీస్ వ్యవస్ద ఓ రక్షణ కవచం లా ప్రతి వారికి అండగా వుంటుంది. అందులో భాగంగా చెడు మార్గాలలో వెల్లె వారికి హెచ్చరిక చేస్తూ మంచి మార్గానికి బాటాలు వేసేలా ఆర్దిక ఇబ్బందులు తో వున్న వారికి వారి జీవన ప్రమాణాలకు మార్గం చూపించేలా స్ఫూర్తి నిస్తు వ్యవస్దను సక్రమైన గాడిలొ పెట్టటానికి యువతకు అండాగా స్ఫూర్తి గా ఉండేలా పోలిసు వ్యవస్థ పని చేస్తుంది. బుధవారంనాడు పొల్లూరు గ్రామం లో మోతుగూడెం పోలీస్ వారి ఆధ్వర్యంలో గ్రామ సభను ఎస్సై ఆద్వర్యంలో ఎర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పరివర్త న కార్యక్రమం లో భాగంగా మోతుగూడెం ఎస్సై వాసంశెట్టి సత్తిబాబు మాట్లాడుతూ యువత చెడు మార్గం లో వెళ్లకుండా భవిష్యత్తును పాడుచేసుకో కుండా మంచి మార్గం లో నడవాలని కష్టపడి పని చేయాలని బాగా చదువు కుని ఉద్యోగం సాదించాలని తెలిపారు. చెడు మార్గం కేవలం కొన్ని రోజులు బాగుంటాయి మిగతా జీవితం మొత్తం కష్టంగా ఉంటుందన్నరు మంచి



మార్గం కొన్ని రోజులు ఇబ్బంది ఉన్న జీవితం మొత్తం సంతోషం గా ఉంటుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఏపిమజెన్కో డిఇ బాలకృష్ణ సివిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాబురావు సర్పంచ్ ఆకేటి సీత పొల్లూరు పంచాడా. నాని. మడ్డు. శివరామకృష్ణ పేపాకాయల. శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు

# రాష్ట్రాన్ని దోచేస్తున్న సీఎంకుచరమ గీతం పాడండి

## - జిల్లా టిడిపి ఇన్చార్జ్ బండారు సత్యనారాయణమూర్తి

రౌతులపూడి, నవంబర్ 16( ప్రభాతవార్త ): ఒక్క ఛాన్స్ పిలుపునిచ్చి అధికారం చే జిక్కించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి 2024 ఎన్నికల్లో చ రమగీతం పాడాలని జిల్లా టిడిపి ఇంచార్జ్, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పాదయాత్రలో ఒక ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని దోచే స్తున్నాడన్నారు. కేంద్రం ఇచ్చిన పథకాలు, నిధులు సైతం ప్రజలకు అందించలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని అధోగతి చేస్తున్నారన్నారు. బుధవారం మండలంలోని జల్దాంలో నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల రాజా ఆధ్వర్యంలో జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అధ్యక్షతన ప్రత్తిపాడు నియోజకవర్గ సబ్ ఏజెన్సీ గిరిజనులకు గిరిజన సదస్సు, ఆర్ టి ఎస్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ సబ్ ప్లాన్ ఏజెన్సీ లో ఉన్న 59 గిరిజన గ్రామాలను ఐదవ షెడ్యూల్లో కలపాలనే సమస్య 40 ఏళ్లుగా ఉందన్నారు. దీనిపై 2002లో అప్పటి కేంద్ర మంత్రి ఎర్రమనాయుడు పార్లమెంట్లో ప్రస్తావిస్తే వాజ్పేయి ప్రభుత్వం స్పందించి రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశించిందన్నారు. వెంటనే నాన్ షెడ్యూల్ ప్రాంతాన్ని గుర్తించి ఫైలు కేంద్ర ప్రభుత్వానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



పంపించారన్నారు. 2004లో ఎన్నికల రావడం, కేంద్రం, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు ఏర్పడకపోవడంతో ఈ సమస్య అలాగే ఉందన్నారు. నేడు జగన్ ప్రభుత్వం లో గిరిజన ఎమ్మెల్యేలు, మంత్రులు ఉన్న ఈ సమస్యను గాలికి వదిలేయడం విడ్డూరమన్నారు. 2024లో టిడిపి అధికారం చేపట్టిన వెంటనే నాన్ షెడ్యూల్ ప్రాంతాన్ని ఐదవ షెడ్యూల్లో చేర్చడానికి అసెంబ్లీ తీర్మానం చేసి, కేంద్రంలోనూ ఆర్డినెన్స్ చేయిస్తామని ఆయన గిరిజనులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడుతమరాల సత్యనారాయణ, భాస్కర్ బాబు, ఈగల సత్యనారాయణ, నందమూరి రాజా, పైల సాంబశివ, బద్ది రామారావు, వెన్న శివ, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు మహిళ మాటామంతి



అమలాపురం, నవంబరు16,ప్రభాతవార్త : రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు అమలాపురం పట్టణం 15వ వార్డు లో తెలుగుదేశం పార్టీ మాటామంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళల ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యల గురించి చర్చించారు. ఏదైనా సమస్య ఉంటే ఎక్కడ కు వెళ్లినా న్యాయం జరగడం లేదని,టిడ్కో గృహాలు లబ్ధిదారుల కు అప్పజెప్పడం లేదని,గ్యాస్ ,నిత్యావసరాల ధరల సామాన్యులకు అందుబాటులో లేవని మహిళలు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రం లో ఈ అరాచక పాలన పోవాలంటే మహిళలందరూ చైతన్య వంతులై మరల చంద్రబాబు నాయిడుని అదికారం లోకి తీసుకువచ్చి నపుడే సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అధికారి జయవెంకటలక్ష్మి,రాష్ట్ర మహిళా మీడియా కో ఆర్డినేటర్ మాకిరెడ్డి వి.ఎన్.ఎస్.పూర్ణిమ, గెల్లా మీనాకుమారి,గెద్దాడ సత్యవాణి,మట్టపర్తి బారతి, పేరూరి విజయలక్ష్మి,అప్పర్ సుశీల,వాసంశెట్టి శ్రీనివాస్, రాయుడు ఈశ్వరరావు,పట్నాల రమణ, గన్నవరపు లక్ష్మి పూర్ణిమ, టేకి అశ్విని,టేకి విజయలక్ష్మి,పట్నాల లక్ష్మి,పట్నాల కల్యాణి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల పల్లెల్లో నెట్ వర్క్ సమస్య - తంబు వేయటానికి తంటాలు

వి. ఆర్. పురం, నవంబర్ 16,ప్రభాతవార్త : మండలంలోని మారుమూల పల్లెల్లో సెల్ టవర్స్ సిగ్నల్స్ అస్తవ్యస్తంగా మారాయి. దీంతో నెట్ వర్క్ సమశ్య తీవ్రమైంది. నెట్ వర్క్ సమశ్యతో ముఖ్యంగా అంగన్ వాడీ కార్యాకర్తలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అంగన్ వాడీ కేంద్రాలకు వచ్చే స్టాక్ కు సంభందించి, స్టాక్ తీసుకున్న సంభందిత అంగన్ వాడి కేంద్రాల కార్యాకర్తలు తంబు వేయాల్సి ఉంటుంది. తంబు వేయటానికి నెట్ వర్క్ లేక అంగన్ వాడీ కార్యాకర్తలు సిగ్నల్ ఎతుకుంటు చెట్లు పుట్టల వెంబడి పడిగాపులు కాయాల్సి ఉంటుంది. బుధవారం ప్రభాతవార్త చిన్నమట్టపల్లి, సున్నంవారిగూడెం గ్రామాల వైపు వెళ్ళగా సెల్ సిగ్నల్ కోసం అంగన్ వాడీ కార్యాకర్తలు పడరాని పాట్లు పడుతు ఇలా తారస పడ్డారు. ఇదిలా ఉంటే వి. ఆర్. పురం మండలంలో చెప్పుకోవటానికి, ఎయిర్ టెల్, జియో, బి. ఎస్. ఎన్. ఎల్, ఐడియా టవర్లు ఉన్నాయి. వీటి సేవలు మండల కేంద్రం వి. ఆర్. పురం, రేఖపల్లి వరకే పరిమితమని చెప్పటంలో ఎలాంటి సందేహం లేదు. అదైన విద్యుత్ సరఫరా ఉంటేనే



ఫోన్లు పనిచేస్తాయంటే ఆర్చర్యపోనక్కరలేదు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందంటే, అన్ని నెట్ వర్కు మూగనోము పడతాయి. విద్యుత్ సక్రమంగా ఉన్నప్పటికి, మండల కేంద్రం వి. ఆర్. పురం, రేఖపల్లి దాటితే, ఎక్కడ ఏ నెట్ వర్క్ ఉంటదో, అది ఎంత వరకు ఉపయోగపడతదో చెప్పలేని పరిస్తితి. ఇప్పటికైనా సంభందిత నెట్ వర్క్ సంస్దలు తమ లోపాలను సరిదిద్దుకొని, పల్లె పల్లెకు నెట్ వర్క్ సేవలు అందుబాటులోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రైతుల భూమికి ప్రభుత్వ హామీతో.. పూర్తిస్థాయిలో రక్షణ

ప్రత్తిపాడు నవంబర్ 16 ప్రభాతవార్త: రైతుల భూములకు ప్రభుత్వ హామీతో పూర్తిస్థాయిలో రక్షణ కల్పిస్తూ ప్రభుత్వం అనేక రకాల సర్వేలు నిర్వహించి భూములకు సంరక్షణగా నిలబడుతుందని ప్రత్తిపాడు తహసిల్దార్ పిండి వీర వెంకట గోపాలకృష్ణ తెలిపారు. ప్రత్తిపాడు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి గుడాల విజయలక్ష్మి వెంకటరత్నం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ప్రత్తిపాడు జడ్పిటిసి బెహరా రాజరాజేశ్వరి, తహసిల్దార్ గోపాలకృష్ణ ఏ డి లక్ష్మీనారాయణ, వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యులు రెడ్నం వెంకటేశ్వరరావు, పాల్గొని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులందరూ సహకరించి తమ యొక్క భూములు భూములు సంబంధించిన పాస్ బుక్కులు ఆధార్ కార్డులు ఇతర డాక్యుమెంట్లు అన్నీ కూడా తీసుకొని సిద్ధంగా



ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సర్వే పూర్తి చేయడంతో తమ తమ భూములకు సంరక్షణగా ప్రభుత్వపూర్తి స్థాయిలో అండగా నిలుస్తూ రైతులకు అన్ని రకాల సంక్షేమాలు అందిస్తూ భరోసానిస్తుందని తెలిపారు. ప్రతి రైతు ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని రకాలుగా లబ్ధి పొందాలని సూచించారు. రీ సర్వే సంబంధించి పూర్తిస్థాయిలో అన్ని విధాల సహకారం అందిస్తామని గ్రామపంచాయతీ కార్యదర్శి ద్విభాష్యం శ్రీనివాసరావు తెలిపారు. రెవిన్యూ డిపార్ట్మెంట్ వారందరూ పాల్గొని తమ తమ అభిప్రాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ షేక్ బషీర్, ఉప సర్పంచ్ మదినే నూకరాజు, ఏడిది రెడ్డి నాయుడు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ బెహరా దొరబాబు, సేరు కృష్ణా, ఆకుల వీరబాబు, వాసా చిట్టిబాబు, కట్టమురు కొండా బాబు, తదితర రైతులు పాల్గొన్నారు.

**పేరు మార్పు**

నేను, దీకొండ యేసుదాసు, s/o పొలయ్య, H.No.1-140 (NEW No.1-194), కూనవరం గ్రామం, A.S.R. జిల్లా. నా పేరు మార్చుకున్నాను. దీకొండ యేసు దేనియేల్ వైడ్ అఫిడవిట్ తేది : 09-09-2022 నోటరీ Y.S.R.S. శర్మ/ గజిట్ సంఖ్య : 1268. G 1279 తేది 15-11-2022 అందుకు దీకొండ యేసు దేనియేల్ అని పిలువబడతాను.

# పోషకాహారం అవగాహన

సీతానగరం నవంబర్ 16 ప్రభాతవార్త : మండలంలో చినకొండేపూడి పంచాయితీ పరిధిలో ఐసీడీఎస్ గర్భిణీలకు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. సూపర్వైజర్ పెదలక్ష్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాలింతలు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పోషకాహారం, ఫాస్ట్ ఫీడింగ్, వైయస్సార్ కిట్స్ వినియోగించుకోవాలని, చిన్నారుల్లో ఎనీమియా రాకుండా ఆకుకూరలు గుడ్లు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే భోజనం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సత్తిపండురాజు, అంగన్వాడీ టీచర్లు, కార్యదర్శి ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు




గోకవరం నవంబర్ 16. ప్రభాత. వార్త : అమరవీరుల సంస్కరణ వారో ఉత్సవాలు భాగంగా మండల కేంద్రం గోకవరం లో ది లారి ఓనర్స్ ఆసొషియెషన్ యునియన్ ఆఫీస్" భవన్ లో అమర వీరుల సంస్మరణ సభ ఆంధ్ర ప్రదేశ్ రైతు కూలీ సంఘం ఏపీ ఆర్ సి ఎస్ ) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆర్. టి. సి బస్ స్టాండ్ వద్ద నుండి ప్రజలు ఎర్రజెండాలు చేతపట్టి అమరులకు నివాళ్ళు అర్పిస్తూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకంగా నినదిస్తూ సభా స్థలి వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎ .పి .ఆర్ .సి.ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాదంపూడి బాబురావు అధ్యక్షత వహించగా ఎ.పి.ఆర్. సి .ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు, రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు , ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు లు ప్రధాన వక్తలుగా పాల్గొని ప్రసంగించారు. సభలో ముందుగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ విప్లవ అమర వీరుల త్యాగాల ను గుర్తు చేసి, కొనియాడారు. ఈ దేశం లో దోపిడీ, పీడన, వివక్షత, అసమానతలు, నిరోగ్యం, దారిద్ర్యం పోవాలని భారత విప్లవజములో అనేకమంది మహనీయులు తమ అమూల్యమైన ప్రాణాలను తున ప్రాయంగా అర్పించారని కొనియాడారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకొచ్చి ప్రజలపై భారాన్ని మోపుతున్నారని, కేంద్రంలోని నరేంద్ర మోడీ ఈ దేశ సంపదను స్వదేశీ విదేశీ కార్పెట్ శక్తులకు దోచిపెడుతున్నారని వారు విమర్శించారు. సమస్యల మీద ప్రశ్నించకుండా ప్రజలను మతవిద్వేశాలు రెచ్చగొట్టి ప్రజలను మోసం చేస్తున్నారని, ఆదివాసి సంరక్షణ చట్టం సవర్ణ చేసి ఆదివాసీలను బయటకు నెట్టివేసి ,అటవీ సంపదను బహుళజాతి కంపెనీలకి అప్పగించే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుందని వారు ఆరోపించారు. ఆర్ఎస్ఎస్ బిజెపి పరిపాలన మొదలైన నాటి నుండి రోజురోజుకీ దళిత, మహిళల, ఆదివాసి, మైనార్టీలపై దాడులు పెరిగిపోయాయని వాపోయారు. తాడిత పీడత ప్రజలు కులాలకి ,మతాలకి అతీతంగా ఐక్యమై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్సిఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, సహాయ కార్యదర్శి కడితి సతీష్, డివిజన్ నాయకులు సురేష్, పి ఓ డబ్ల్యు (స్త్రీ విముక్తి) జిల్లా నాయకులు వడ్లమూరి మంగాదేవి, పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, డాన్ శ్రీను, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సొంత నిధులతో రోడ్డుకి మరమ్మతులు
## ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర.



దేవీపట్నం నవంబర్16(ప్రభాతవార్త): దేవీపట్నం మండలం, వి.రామన్నపాలెం గ్రామ పంచాయతీలోని లక్ష్మీపురం గ్రామానికి దేవారం/శరభవరం ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు చేయించారని వి.రామన్నపాలెం పంచాయతీ ఎంపీటీసీ ఎస్.శిరీష ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొర మాట్లాడుతూ. లక్ష్మీపురం గ్రామానికి వెళ్లాలంటే రెండు వైపుల నుంచి దారులు ఉన్నాయి గాని ఒకవైపు భయంకరమైనటువంటి వాగు ప్రవహిస్తూ ఉంటుంది వర్షాకాలం వచ్చిందంటే ఈ వాగు దాటి ప్రయాణం చేయలేము. మరొక మార్గం కన్నారం గ్రామం నుండి లక్ష్మీపురం గ్రామానికి వెళ్లడానికి అడవి మార్గం మీదుగా ఉండడంతో వర్షాకాలంలో కొండ వాగులు పొంగి పొర్లడంతో మార్గం మొత్తం మరమ్మతుకు గురవడంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలు కానీ అనారోగ్యానికి గురైన వారు కానీ మెరుగైన వైద్యం కోసం దగ్గరలోని హాస్పిటల్ కి వెళ్ళాలంటే చాలా నరకయాతన అనుభవిస్తున్నారు. ఈ విషయం తన వద్దకు రావడంతో సొంత నిధులతో జెసిబి మాట్లాడి రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు. ఈ రోడ్డు మరమ్మతులకు గ్రామంలోని చిన్న పెద్ద అందరూ సహకరించారన్నారు. ఈ రోడ్డుకు మరమ్మత్తులు చేయించడంతో లక్ష్మీపురం గ్రామ ప్రజలు ఎంపీటీసీ తుర్రం జగదీష్ దొరని అభినందించారు. ఈ కార్యక్రమంలో మిరప శ్రీనువాసు,కోసు రామకృష్ణ,మాజీ ఎంపీటీసీ కర్రి అబ్బాయి రెడ్డి,చొప్ప కొండ గ్రామపంచాయతీ సర్పంచ్ కర్రి చిన్నబ్బాయి రెడ్డి పాముగండి సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమా ఎడ్యుకేషన్, టెక్నికల్ సొసైటీని పరిశీలించిన పరిపాలనాధికారి



యానం నవంబర్ 16, ప్రభాతవార్త: యానం నియోజకవర్గం ఉమా ఎడ్యుకేషన్ & టెక్నికల్ సొసైటీని బుధవారం పరిశీలించిన ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి. ఉమా ఎడ్యుకేషన్ & టెక్నికల్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలను చైల్డ్ లైన్ ప్రాజెక్ట్ ను పరిపాలన అధికారి ముని స్వామి ఇక్కడ చేపడుతున్న కార్యక్రమాలను పరిశీలించారు .సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్. పి రెడ్డి మానసిక వికలాంగులకు ఎలాంటి ప్రత్యేక వసతులతో విద్యను అందిస్తున్నారు అలాగే చైల్డ్ లైన్ ద్వారా ఆపదలో ఉన్న పిల్లలు ఏ విధంగా రక్షిస్తున్నారు అనే విషయాలను ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్య శ్రీనివాస్, ఉమా ఎడ్యుకేషనల్ ,చైల్డ్ లైన్ కో.ఆర్డినేటర్ కె.శ్రీనివాస్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# అధిష్టానాన్ని కలిసిన వైకాపా దళిత నేతలు



కడియం, నవంబర్ 16(ప్రభాతవార్త) : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు కడియం మండలం దళిత నేతలు రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణ రెడ్డిని శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా దళిత నేతలు సజ్జల రామకృష్ణా రెడ్డి ని సాలువాతో సత్కరించారు..అనంతరం జరిగిన సమావేశం లో కడియం దళిత నేతలను ఇటీవల జరిగిన బుర్రిలంక ఇసుక ర్యాంపు వివాదం గురించి సజ్జల అడగగా అక్కడ పరిస్థితి ని పలు అంశాలను వివరించినట్లు మండల వైసీపీ అధ్యక్షుడు యాదల స్టాలిన్ స్థానిక విలేకరులకు తెలిపారు.. అలాగే రాజమండ్రి రూరల్, రాజమండ్రి నగరం నియోజకవర్గాలకు సబంధించి దళితులకు నామినేటెడ్ పోస్టులలో అన్యాయం జరుగుతుందని తెలిపామన్నారు.. ఈ తొమ్మిది సంవత్సరాలో ప్రప్రధమంగా దళిత నాయకులను తీసుకోనివెళ్లి పార్టీ అధిష్టానం వద్ద వాళ్ల అసంతృప్తిని వినిపించడం జరిగిందని, పార్టీ వెన్నెముకగా ఉన్న దళితులకు అన్ని విధాలా న్యాయం జరిగేలా చూడాలని కోరగా తప్పకుండా న్యాయం జరుగుతుందని, దళితులకు పెద్ద పీట వేసి ముందు ఉంచుతామని సజ్జల భరోసా ఇచ్చినట్లు కడియం దళిత నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడియం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జేగురుపాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్ తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు ప్రశాంత్ కుమార్, ఎంపిటిసి మెల్లిమి గంగరాజు, వారా రాము, పెయ్యల రాజేష్, విప్పర్తి ఫణి కుమార్, కాగిత రాజు ,బళ్ళ అన్నవరం, ఎ ళ్లే వీర్రాజు, నల్లా ప్రసన్న, తాతపుడి రాంబాబు,సాకా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు....

## ఆనందోత్సాహాలతో రెవెన్యూ ఉద్యోగుల కార్తీక సమారాధన



మామిడికుదురు. నవంబర్16 ప్రభాతవార్త : కోనసీమ జిల్లా పరిధిలోని రెవెన్యూ ఉద్యోగుల కార్తీక సమారాధన బుధవారం మామిడికుదురు మండలం లోని పాసర్లపూడి బాడవ వైనతీయ గోదావరి నది ఒడ్డున కొబ్బరి తోటల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగింది. ఎల్లప్పుడూ చాలా బిజీగా ఉండే రెవెన్యూ ఉద్యోగులు ఈ ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆనందంగా గడిపారు. తొలుత వనసమారాధన ప్రాంగణంలో నాటిన ఉసిరి చెట్టువద్ద పూజలు చేశారు. అనంతరం సాంప్రదాయ నృత్యాలతో కార్యక్రమాలను ప్రారంభించారు. అమలాపురం ఎం. పి. చింతా అనూరాధ, రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా,ఎమ్మెల్సీ ఐ. వెంకటేశ్వరరావు లను ఆర్డీవో వసంతారాయుడు తో పాటు పలువురు అధికారులు శాలువాలతో పాటు జ్ఞాపికలు ఇచ్చి సత్కరించారు. అనంతరం కలెక్టర్ శుక్లా ఎం.పి.అనూరాధ తో పాటు పలువురు అధికారులు బోటులో ప్రయాణం చేసి గోదావరి అందాలను తిలకించారు. డిఆర్వో సి. హెచ్. సత్తిబాబు,సిఇఓ ఎన్.వి.వి.సత్యనారాయణ,డిఎస్పీలు మాధవరెడ్డి,కె.వి.రమణ తహశీల్దార్ సి. హెచ్. నాగలక్ష్మమ్మ, ఎం.పి.డి.ఓ. కె. వేంకటేశ్వరరావు,ఎం.ఇ.ఓ. కె.ప్రసాదరాజు జిల్లాలోని తహశీల్దార్లు రెవెన్యూశాఖ కు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలు వింటూ... సంక్షేమ పథకాలు వివరిస్తూ...
## - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి రాజా



తుని, నవంబర్ 16,ప్రభాతవార్త : తునిలో ప్రజల సమస్యలు వింటూ, పరిష్కారం చేపడుతూ,ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలని ప్రజలకు వివరిస్తూ రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి దాడిశెట్టి రాజా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సాగింది. తుని పట్టణంలోని 2వ వార్డ్ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి దాడిశెట్టి రాజా పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాలు అందుతున్న తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ప్రజలు చెప్పే సమస్యలను సావధానంగా వింటూ వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందే విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఏలూరు సుధా బాలు, వైస్ చైర్మన్ పామర్తి మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు, విద్యుత్ శాఖ డి ఈ ఈ కిషోర్,వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ మార్నీడు శ్రీను,గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్ర రెడ్డి, వైసీపీ నేతలు రేలంగి రమణ గౌడ్, అల్లాడ దివాణం,బోడపాటి శ్రీను, బుద్దిగ దారేషు,వివిధ వార్డులకు చెందిన కౌన్సిల్ సభ్యులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ రికార్డ్స్ సాధించిన రుషిత్ కు కలెక్టర్ హిమాన్ను శుక్లా ప్రశంసలు



ఆత్రేయపురం, నవంబర్ 16( ప్రభాతవార్త ) : డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి కి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఇంద్రజాలికుడు శ్యామ్ జాదుగర్ మనువడు అతి చిన్న ఇంద్రజాలికుడుగా చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం సాధించిన సందర్బంగా పాసర్లపూడి లో రెవెన్యూ ఉద్యోగుల కార్తిక వన సమారాధనలో శ్యామ్ ద్వారా తెలుసుకున్న కలెక్టర్ హిమాన్ను శుక్లా, ఎంపి అనురాధ, రుషిత్ ను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో రుషిత్ బ్రిటీష్ వరల్డ్ రికార్డ్, ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా తన 20 నెలల చిన్న వయసులో ఇంద్రజాలం చేయడం ద్వారా ప్రపంచ రికార్డ్స్ ను నమోదు చేశాడు.

# ఈ నెల 27, 28వ తేదీల్లో ఆల్ ఇండియా డ్రైవర్స్ సభ
## ఏపీ హెూం మంత్రిను ఆహ్వానించిన జయహెూ రథ సారథి



కాకినాడ క్రైం, నవంబర్16, ప్రభాతవార్త : కాకినాడలో నవంబర్ 27, 28వ తేదీల్లో దేశ వ్యాప్తంగా ఉన్న డ్రైవర్లతో జరగనున్న సభకు ముఖ్య అతిథిగా ఏపీ హెూం మంత్రి తానేటి వనిత రానున్నారని జయహెూ రథ సారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసు యేలేటి తెలిపారు. బుధవారం హెూం మంత్రి క్యాంపు కార్యాలయంలో వనితను కలిసి ఆహ్వానించామన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడమే ముఖ్య లక్ష్యంగా ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. నవంబర్ 27వ తేదీన దేశ వ్యాప్తంగా ఉన్న డ్రైవర్ సంఘ నాయకులతో సమావేశం ఉంటుందన్నారు. 28వ తేదీన రాష్ట్రీయ చలక్ ఏక్తా మహామంచ్ పేరుతో డ్రైవర్లు, క్లీనర్లతో భారీగా నమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కాకినాడ అంబేద్కర్ భవన్ లో జరగనున్న ఈ కార్యక్రమానికి దేశ వ్యాప్తంగా ఉన్న డ్రైవర్లు, క్లీనర్ కు పెద్ద ఎత్తున హాజరవుతారన్నారు. గౌరవ ప్రదమైన గుర్తింపు కోసం జరుగుతున్న ఈ సభలో ప్రతి డ్రైవర్, ప్రతి క్లీనర్ పాల్గొని విజయవంతం చేయాలని వాసు యేలేటి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జయహెూ రథ సారథి సెక్రటరీ భూపతి రాజు, క్యాషియర్ కిషోర్, అడ్వైజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని సన్నిధిలో ఎలెక్టోరల్ రోల్ అబ్జర్వర్



అయినవిల్లి, నవంబర్ 16 (ప్రభాత వార్త ) : ఆంధ్రప్రదేశ్ మరియు డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఐ.ఏ.ఎస్., కమీషనర్ ఆఫ్ కాలేగైట్ ఎడ్యుకేషన్ , సెక్రెటరీ, జి.ఎ.డి. డా. పోలా భాస్కర్ బుధవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు పొందారు. వీరికి ఆలయ ఛైర్మన్ నంబూరి వెంకటరమణరాజు, ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికినారు. అర్చకులు వేద ఆశీర్వచనం, తీర్ధ ప్రసాదములు అందజేయగా , ఛైర్మన్ శేష వస్త్రముతో సత్కరించి, స్వామి వారి చిత్రపటాని భాస్కర్ కు అందజేసారు. వీరి వెంట కొత్తపేట ఆర్.డి.ఓ యం.ముక్కంటి ఉన్నారు.

# పంచాయతీ కార్యాలయం తరలిస్తే సహించం
## - సర్పవరం గ్రామస్తులు రాస్తారోకో - సచివాలయం మాత్రమే తరలిస్తున్నాం ఈఓపిఆర్డీ



కాకినాడ రూరల్, నవంబర్ 16,( ప్రభాతవార్త) : రూరల్ మండలం సర్పవరం గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం తాపీ మేస్త్రి సంక్షేమ భవనం సమీపంలో సచివాలయం వద్దకు తరలించారని గ్రామస్తులు పూల మార్కెట్ వద్ద రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేశారు. కొన్ని సంవత్సరాలుగా గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యాలయాన్ని తరలిస్తే సహించేది లేదనీ కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. పలు రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు, పెద్ద ఎత్తున ప్రజలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని స్థానిక పూల మార్కెట్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు పెద్ద ఎత్తున నినాదాలు చేసారు. అందరికీ అందుబాటులో ఉన్న పంచాయతీ కార్యాలయాన్ని తరలిస్తే సహించేది లేదనీ ఘంటాపథంగా తెలిపారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు పుల్ల శ్రీరాములు మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో పనులు అస్తవ్యస్తంగా ఉంటున్నాయన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల పై సమాచార హక్కు చట్టం క్రింద ధరఖాస్తు చేసినా సమాచారం ఇవ్వటం లేదని ఆరోపించారు. వైసిపి నాయకులు చైర్మన్ శ్రీను మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని తెలిపారు. ప్రజల నిరసన వద్దకు చేరుకున్న మండల ఈఓపిఆర్డీ మాట్లాడుతూ పంచాయతీ కార్యాలయాన్ని ఎక్కడకు తరలించటం లేదనీ కేవలం పంచాయతీ కార్యాలయంలో ఉన్న సచీవాలయన్నీ మాత్రమే తరలిస్తున్నామనీ వివరణ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ నాలుగు సచివాలయాలకు తాను ఇన్చార్జిగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నానని, గ్రామంలోని సమస్యలపై చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నానని తెలియజేశారు . ప్రజలు చేపట్టిన ఈ నిరసన కార్యక్రమంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా రూరల్ సిఐ ఆకుల మురళీకృష్ణ, ఎస్సై మౌనిక చర్యలు చేపట్టారు.

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..



సఖినేటిపల్లి నవంబర్ 16, ప్రభాత వార్త: సఖినేటిపల్లి మండలం, అంతర్వేది పాలెం కూడలి లో గన్నవరం పంట కాలువ లో టాటా ఏ సి వాహనం అదుపు తప్పి కాలువలో తిరగబడింది . వాహనం లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు, వారికి ప్రమాదం ఏమీ జరగలేదు, చిన్నచిన్న గాయాలు తో బయట పడ్డారు. ఈ ప్రమాదం కు కారణం స్టీరింగ్ భిగిసిపోవటం తో ప్రమాదం అని తెలియ జేసారు.